
# దాహం

శివల జగన్నాథరావు



'ప్రపంచకం అంతా మండి పోతూందా? ఈ యిళా పట్టం వే ఇలా మండి పోతూందా?' అనుకున్నాడు బైరాగి. కుడిచేతిని కళ్ళకి ఎండదనరునించి అడ్డం పెట్టుకొని, రోడ్డుమీదికి వేళ్ళల్లోంచి చూస్తూ.

రోడ్డుమీద వాహనాలు ఎక్కువగా తిరగడంలేదు. మనుషులుకూడా అట్టే తిరగడంలేదు. ఆ మెయిన్ రోడ్డుకి ఇటూ అటూవున్న ఆడపిల్లలబళ్ళు సెలవ లిచ్చేసి మూసేసేరు. అంచేత అక్కడ బీటుకుర్రాళ్ళ నిలువుకొలువులుకూడా లేవిప్పుడు. సాయంత్రం బాగా చల్లబడ్డాక రోడ్డు కలకల్లాడాక వాళ్ళక్కడ చేరుతున్నారు, కొద్దిగా. ఆ జంక్షన్‌లో ఓవేపు కిళ్ళీబడ్డీ అప్పల్స్వామి బడ్డీలో కూచుని, అరకన్నుతో 'పుణ్యదినాలుగని షైములో పూజారి గుళ్ళోంచి చూసేట్టు' ఎదురు చూస్తున్నాడు.

'ఆడికొట్లో సోడాకాయి లున్నాయి. రంగు నీళ్ళున్నాయి, మంచు ఏపినవి. ఆడెంత అదృష్టవొంతుడూ! అనుకున్నాడు బైరాగి. అవి బాంకులో డబ్బులాగా బీరువాలో బట్టలాగా అనిపించి కావల్సినప్పుడు తీసుకు తాగుతాడు ఎంచక్కా'— అనుకున్నాడు.

బైరాగి నివాసం ఆ రోడ్డులో ఎత్తు సందు ఒకదాన్ని అనుకొనివున్న ఫ్రిజిడీరు షాపు పక్కన. అక్కడో చింత చెట్టుంది. అది కాయలు కాయకపోయినా, కొస్త పచ్చగా. దానికింద చేరినవాళ్ళకి

'నీడని - యివ్వటమే తనపని' అన్నట్టు, పిల్లల్ని తల్లిలా రక్షణ ఇస్తూంటుంది. బైరాగి చింతచెట్టుకింద చిరుగుల చాప ఒకటి వేస్కుని కూచుంటాడు. నడుముకి ముతకపంచె చుట్టుకుంటాడు. పక్కనే ఓ కర్ర. ఇంకా పింగాణీ ముంత, తప్పేలా, ఓ గుడ్డలమూటా, వుంటాయి. ఆ చుట్టుపక్కల మిషను కొట్లల్లో గుడ్డ పేలికల్ని అడుక్కుతెచ్చుకుని, అవన్నీ మూటగాకట్టి, తలకింద దిండుగా అమర్చు కుంటాడు పడుకున్నప్పుడు.

బైరాగి నెత్తిమీద పండు వెంట్రుకలు అతడి పరువం ఏనాడో పోయిందని చెబుతున్నాయి. అతనికి మునుపు పెళ్లాం, కూతురూ వుండేవారనే సంగతి అతడి కథని అడిగిన వాళ్ళకే తెలుస్తుందిగాని— అతనికో కాలు అవుడయిందన్న విషయం (రోడ్డుమీద బస్సు ప్రమాదంలో ...) అతన్నెవరూ అడగక్కర్లేకుండానే తెలిపి పోతుంది!

ఎండలోకి చూస్తూ నిట్టూర్చేడు బైరాగి. అప్పల్నాయుడి అతడికి ఎంతో ధనవంతుళ్ళా, అత్యవసరాల్ని అరనిము షంలో తీర్చగలిగే అమాత్యుడిలా కని పిస్తున్నాడు! ఒక్కటంటే ఒక్క సోడా కాయి ఇస్తే బావుణ్ణాడు!? గొంతుతడిపి, గుండె చల్లబడీ, తేటగా, సుకంగా వుంటాది!!

బైరాగి తనముందు నేలమీద పరిచిన గుడ్డలో 'దరమరాజులు' పడేసిన పైసాలు తీసి లెక్కపెట్టేడు. అవి మొత్తం ఆరే ఆరుపైసాలున్నాయి! ఎలా!? అప్పల్నాయుడి సోడాకాయి తాడా? ఎలా?

బైరాగి ఏదో ఆశతో నింపాదిగా లేచేడు, కర్ర పట్టుకుని. పైసాలు పిడి కిట్లో పట్టుకున్నాడు! అప్పుడెవరో ఆ తన్న వెళుతూంటే పిలిచేడు జాలిగా, ఆర్ద్రతగా ...దరమం చేయమంటూ. ఆ ఆసామీ ఉలకలేదు. పలకలేదు. సరిగదా కాండ్రించి రోడ్డుమీద వూసి మరీ వెళ్ళి పోయేడు!! బైరాగి ఆ అవమానాన్ని పట్టించుకోలేదు. తన్లాంటివోల్లకలాంటియి అవమానాలుకావు! అవి లెక్కెట్టితే, నాటించుకుంటే బతకడం శానా కస్టం, మరి! అందుకని చూసీ చూణ్ణట్టుపోడ(వే! ఇంకా ఆశతో, కాంక్షతో ఇంకో ఆసా మీని, మరో బాటసారిని అడిగాడు అర్ధిం చేడు. వేడుకున్నాడు. ప్రార్థించేడు. ఉహూ. ఒక్కటంటే ఒక్కపైసా పుట్టలేదు, మరి!

బైరాగి ఈడ్చుకొంటూ కిళ్ళీబడ్డీ దగ్గ రికి వెళ్ళాడు.

ఎండ ఎండ ఎండ!! ఎన్నికల్లో పార్టీవోళ్ళలా ఉధృతంగా వున్నది! పూర్వం రాక్షసరాజులు మునుల్ని, దర మాత్ములీ్న కాల్చుకుతిన్నట్టు కాల్చుకు తింటున్నది! తన్లాంటోళ్ళని దరిద్రంలా పట్టుకు పీడించుకుతింటున్నది!!

టక్కూ టక్కూ కర్ర కొట్టుకుంటూ బైరాగి అప్పల్నాయుడి కొట్టుని సమీపిం చేడు. ఆడు సోడాకాయివ్వడు అనితెల్సు. అయినా ఏదో ఆశ. దాహంతో గొంతు, వాళ్ళూ అర్చుకుపోతోన్న బాధలో. అప్పల్నాయుడిని దేబిరిస్తే ఏమో వాడు కనికరిస్తాడేమోనని ఏమూలో కపింత కోరిక!! కోరిక ఎంత బలమైంది!! ఇదే గనక ఇంత పీడించుకు తినకపోతే మనిషి ఎవడిమట్టుకు వాడు మహారాజే!! ఎవణ్నీ

ఏదీ అడగడు! ప్రాధేయపడడు! అణిగి వుండడు! సేవలు చేయడు! వాడి పౌరుషాన్ని చంపుకోడు!!

ఎండ దాహంలావుంది! ఇదిపైనా, అది లోపలా ఆర్చుకుతింటున్నాయి! నెత్తిమాడిపోతోంది. అరికాళ్ళు కాలిపోతున్నాయి.

"బాబూ!"

పిలిచేడు అప్పల్స్వామిని. అప్పుడే చిన్న కునుకు తీయబోతున్న అప్పల్స్వామి త్రుళ్ళిపడ్డాడు. ఇటుచూసేడు. ఎవరో బేరగాడనుకున్నాడు. కాని .. పుట్టింటికి వెళ్ళిన అర్ధాంగి అవాళే వస్తుందని ఎదురుచూస్తోంటే అప్పులవారు తలుపు కొట్టి వచ్చినట్టు . అప్పల్స్వామికి ఆశాభంగమైంది. ఛర్రుమన్నాడు.

"ఏటీ? సరాసరిక్కడికే వొచ్చీ పీక్కుతింటన్నావా? ఫో! ఫో!"

"గొంతారిపోతన్నాదయ్యా ..."

"అయితే నన్నేంటి సెయ్యమంటావ్?!"

"ఒక్క సోడాకాయ ."

"ఓహో!" వికటంగా నవ్వేడు అప్పల్స్వామి. "డబ్బు లైచ్చేవేంది!"

బైరాగి అరచేతిలో పైసాలు చూపించేడు.

"ఎన్నవీ?"

"ఆరండి;"


అప్పల్స్వామి సింహం బల్లిని చూసినట్టు చూసేడు.

బైరాగి బ్రతిమాలేడు అప్పల్స్వామిని. సోడాకాయిచ్చి పుణ్యం కట్టుకోమన్నాడు. తర్వాత అడుక్కున్న డబ్బులు ఇచ్చేసి ఆ బాకీ తీర్చేస్తానన్నాడు. ఏమన్నా అప్పల్స్వామి వినిపించుకోలేదు.

"ఫోరా ఫోఫో! జాలిపడ్తే గోతిలో పడతాంరా మేం! వ్యాపారం అడుక్కుతిన్నట్టే ఇంకప్పుడు. ."

బైరాగి విస్పృహతో కర్ర కొట్టుకుంటూ, ఆ పక్కన కాస్త నీడవుంటే అక్కడికి వెళ్ళి నుంచున్నాడు. ఎండ.... దాహం! గొడ్పు... ఒగర్పు! తాపం ... శోష! దాహం దాహం! ఇదెంత శక్తి గలదీ?! దీనికెంత బలవుందీ?!

చిన్నతనం జ్ఞాపకం వచ్చింది బైరాగికి. తండ్రీ తల్లీ ఎలా వుండేవాళ్ళో తెలీకుండా, గాలికీ, ధూళికీ పెరిగి, అడుక్కున్న అన్నంతో వొళ్లు పెంచుకొని తిరిగే బైరాగి! ఎవరో ఓ దర్మాత్ముడు తనింట్లో పన్లు చెయ్యమన్నాడు. తిండి, గుడ్డముక్క ఇస్తానన్నాడు. సంతోషంగా వొప్పుకున్నాడు బైరాగి. ఆ ఇంట్లో నీళ్లు పట్టడం, ఇల్లు వూడ్చడం, సర్దడం, బట్టలు ఉతకడం, బజారుపని, అన్నీ చేసేవోడు. ఇంకో చింతా, చికాకూ లేకుండా రోజులు దొర్లిపోతూంటే ... ఓ మార్పు మబ్బులా వొచ్చిపడ్డది!! తన్నికమ్మేసింది! వారింట్లో పాచిపని చేసే రంగిమీద తన కళ్ళు పడినయ్యి! అప్పుడు తనకి వయసు వచ్చింది. మీసం వచ్చింది. కండలు గట్టిపడినాయి. ఒంట్లో నెత్తురు వేడి ఎక్కుతోంది. రంగి మాంచి యవ్వనంలో వున్నది. దాని అవయవాల్లో పొంకం, బింకం తన కళ్ళల్లో కామాన్ని. కుంపట్లో నిప్పుని విసినకర్ర రేపినట్టు రేపేయి!! ఓ మధ్యాన్నం ఆ ఇంటివారంతా సిన్మాకి వెళ్ళేరు. పనిదివొస్తే గిన్నెలు పడవేసి, తోమిన గిన్నెలు




లేసిపోతే అది....వయసులోవున్న గుంట పైగా దానికీ నీ పోలికే వొచ్చినాది. మగదాహం పట్టుకున్నాద్దానికి!! వొగలూ, వొయ్యారాలూ నావయినాయి! ఇంట్లో వుండేదికాదు! ఎటెటో తిరిగొచ్చేది. అలా తిరిగి తిరిగి ఆఖరికి ఎటో వుడాయించీసింది! మాం సెప్పే మాటలు దానిసెవుల్లో సత్తేగదా!!

సంసారం చిందరవందరయిపోడంతో, ఇంక సంపాదనమీద, బతుకుమీద, అన్నింటిమీదా కోరికలు వచ్చిపోయేయి!! రిక్షా వొదిలీసేడు. ఆ ఇల్లు వొదిలీసేడు. ఆ వూరే వొదిలీసేడు. అసలు చచ్చిపోదావనుకున్నాడు. రెండు మార్లు వురేసుక్కోబోయేడు! కాని ప్రాణం దాని పిగదరగా! సెద్దతీపిది!! సావనియ్యనేదు!! ప్రమాదం జరిగినప్పుడైనా ప్రాణం పోలేదు! దొరికినచోట.... ఎవురో ఇంత ముద్దపెట్టినప్పుడు తింటున్నాడు. క్రమంగా ఇలాగ....ఈ బతుక్కి అలవాటయిపోయేడు. ఇందులోకి దిగడానికి గవురవం, అబిమానం అడ్డు రావడమన్న గొడబే నేదు తనకి. వేదాంతం, వయిరాగ్యం ఈ తోవలో మళ్ళించీసేయి!....

* * *

బైరాగి బుర్ర ఆలోచనల్తో అలిసిపోయింది పూర్తిగా. కళ్ళు గిర్రున తిరుగుతున్నాయి. నేలేదో, నింగేదో ఆనటంలేదు! వొళ్లు తూలుతోంది. నోరు పూర్తిగా ఎండిపోయింది. దాహం దాహం....అప్పుడెప్పుడో వాంఛలా బలంగా, శత్రువులా, శరీరంలో నవనాడుల్లోకు స్తీపట్టి, చిత్తుచేసేసింది.

ఆ మధ్యాహ్నం. ఆ ఎండలో నడిరోడ్డు పక్కన, ఓ బడుగుజీవి దాహంతో గిల గిల కొట్టుకుని, ధబ్బుమని నేలన పడి. ప్రాణాన్ని గాల్లోకి వదిలేసింది. □